




## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;మెదక్ జిల్లా పెద్దశంకరంపేట్ మండలం జుకాల్ గ్రామానికి చెందిన బెస్తా లక్ష్మయ్య (25) నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. 13.03.2026 మధ్యాహ్నం 12.30 ప్రాంతాల్లో యెల్లమ్మరాళ్లపాయ సమీపంలో సోదరులు సంగమేశ్, దత్తులతో కలిసి తెప్పపై వేటకు వెళ్లిన లక్ష్మయ్య సాయంత్రం 4.30 సమయంలో అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు, గ్రామస్తులు భారీగా గాలింపు చేపట్టినా అతని జాడ దొరకలేదు.

మిగతా 2లో...




# పది విద్యార్థులకు కార్పొరేట్ గాలం

**పది పరీక్షలు ముగియక ముందే రంగంలోకి కార్పొరేట్ కాలేజీలు**

**ఫీజుల్లో రాయితీ ఇస్తామంటూ ప్రచారం**

మెదక్, మార్చి 14 : కార్పొరేట్ విద్యాసంస్థల మాయాజాలానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు బలవుతున్నారు. పది పరీక్షలు ముగియక ముందే ఇంటర్ అడ్మిషన్ల కోసం జిల్లాలో విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ మభ్యపెట్టి తమ కళాశాలల్లో చేర్చుకునే విద్యార్థుల వివరాలను ముందుగానే సేకరించి వారి ఇళ్ల వద్దకు వెళ్లి అడ్మిషన్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా హైదరాబాదులోని పలు కార్పొరేట్ జూనియర్ కళాశాల ఏజెంట్లు విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ ఇంటర్, ఎంసెట్, ఐఐటీ, జేఈఈ అంటూ ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. ముందస్తుగా అడ్మిషన్ తీసుకొని ఫీజు చెల్లిస్తే రాయితీలు ఇస్తున్నారు. జిల్లాలో 60శాతానికి పైగా పలు కార్పొరేట్ కళాశాలల్లోనే అడ్మిషన్లు పొందుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కార్పొరేట్ యాజమాన్యాలు పోటీ పడుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ముందుగానే మాట్లాడుతూ వారి సహ కారంతో అడ్మిషన్లు పొందుతున్నారు. ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందుకోసం కార్పొరేట్ సంస్థలు ఏజెంట్లను రంగంలోకి దింపారు. జిల్లాలో ఒకవైపు పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభం కాగా ఏప్రిల్ 13వరకు కొనసాగుతాయి. మరోవైపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పది కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కళాశాలల యజమాన్యాలు 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల కోసం హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల నుంచి నిత్యం తల్లిదండ్రులకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి.

## ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ (ప్రజాజ్యోతి ) 14 మార్చి : జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యలు తలెత్తకుండా వినియోగదారులకు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం కోసం జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఈ కమిటీలో ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రాంతీయ మేనేజర్లు, ఆర్‌టీఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల జిల్లా సంక్షేమ అధికారులు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల సంఘ ప్రతినిధి సభ్యులుగా ఉంటారని, జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్‌గా వ్యవహరించను న్నట్లు తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో నిల్వల స్థితిని రోజువారీగా పరిశీలించడం, నిల్వ కేంద్రాలు

మిగతా 6లో...

# ముగ్గురి ప్రాణం మింగిన బస్సు..

- రక్తమోడిన హైవే రోడ్డు
- ముగ్గురు స్పాట్ డెడ్ -బూరుగుపల్లి భూతి పూర్ లో విషాదం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు






కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 14 : బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన శనివారం సాయంత్రం కొల్చారం మండలం రాంపూర్ శివారులో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, మృతుల బంధువుల కథనం ప్రకారం హవేలీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన అమృత్ గౌడ్ (50), అతని కుమారుడు రిషి వర్ధన్ గౌడ్ (12), అలాగే అల్లుడు సాయి గౌడ్ (35) కలిసి మండలంలోని రంగంపేట గ్రామంలో శనివారం జరిగిన తమ బంధువు ఇంటి తొట్టెల కార్యక్రమానికి హాజరయ్యా రు. కార్యక్రమం అనంతరం ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో మెదక్- హైదరాబాద్ 765 డి జాతీయ రహదారిపై రాంపూర్ శివారులో మెదక్ వైపు నుంచి నర్సాపూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరి వాహనాన్ని ఢీకొట్టింది.

మిగతా 3లో...

# పెండింగ్ బిల్లులు,పీఆర్సీ-డీఏలపై అసెంబ్లీలో మాట్లాడాలి

**-ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ఉపాధ్యాయ సంఘం వినతి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 14:** పెండింగ్ బిల్లులు,పెండింగ్ బకాయిలు,పీఆర్సీ అమలు,పెండింగ్ డీఏల వంటి ఆర్థిక సమస్యలపై శాసనసభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కి శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాశి భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులు మాధవరెడ్డి,నరేందర్ గౌడ్,



రామచంద్రం,రవి,గద్దె రాజు, ప్రభాకర్,లక్ష్మీనారాయణ,మాకం రాజు,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా ఆలయ పంచమ వార్షికోత్సవం

**-భారీగా తరలివచ్చిన భక్తులు- ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మర్చి 14:** కౌడిపల్లి మండలం పరిధిలోని పాంపల్లి గ్రామంలో శ్రీ శివ పంచాయతన నవగ్రహ సహిత శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాల పంచమ ఆలయ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా సాగింది. గ్రామ పురోహితులు, వేద పండితులు మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఫణీంద్ర శర్మ రవీంద్ర శర్మ, విక్రమ్ శాస్త్రి, లక్ష్మీకాంత్ శర్మ బృందం నేతృత్వంలో ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో అభిషేకం పంచామృత అభిషేకం, చందన అలంకరణ నిర్వహించారు. అలాగే గణపతి హోమం వాస్తు హోమం నవగ్రహ హోమం పురుష సూక్త అవనం శ్రీ సూక్త అవనం రుద్ర నమక చమక అవనం హోమం నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ,బలి ప్రధానం, మహా పూర్ణాహుతి , మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ , అనంతరం ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల కాడి యశోద బాలకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచమ వార్షికోత్సవాన్ని సందర్భంగా ఆలయానికి రంగులు వేయించిన దాత ఉమామహేశ్వరి రమేష్ దంపతులు హైదరాబాద్ వేద పండితుల చేత ఆశీర్వచనం అందించి సర్పంచి యశోదా



బాలకృష్ణ ఘనంగా సత్కరించారు అనంతరం అన్నదాత సర్పంచ్ యశోద బాలకృష్ణను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గాదె సత్యనారాయణ వార్డు సభ్యులు నాయిని కృష్ణ గౌడ్, పాము శోభ మల్లేశం ,పాము సత్యనారాయణ ,గాదే రాకేష్, గాదే నాగరాణి వెంకటయ్య, పాంపల్లి గ్రామ పెద్దలు యువకులు, మహిళలు వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలు, ప్రముఖులు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు అంటే భయం కాదు... మీ ప్రతిభను నిరూపించుకునే గొప్ప అవకాశం

**- కాంగ్రెస్ ఎక్స్ మాజీ యూత్ ప్రెసిడెంట్ జహీరాబాద్ మండల్ హోలియా యం. రాములు**

**జహీరాబాద్, మార్చ్ 14(ప్రజా జ్యోతి న్యూస్):** నియోజకవర్గ పట్టణ పరిధిలోని ఎక్స్ కాంగ్రెస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ జహీరాబాద్ మండల్ హోలియా దాసరి మేకలి రాములు మాట్లాడుతూ.. జరుగుతున్న పదో తరగతి పరీక్షలు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. మీరు కష్టపడి చదివిన శ్రమ తప్పకుండా మంచి ఫలితాలను అందిస్తుంది. ధైర్యంగా పరీక్షలు రాసి మీ తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణం కావాలి. రాస్తున్న పరీక్షలు ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడి చదివి తుది పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థినీ,



విద్యార్థులు భావి తరాలకు స్ఫూర్తిగా మీరూ ఎలాంటి ఒత్తిడి, భయాం దోంలనకు లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యా యులకు, మీ పాఠశాలకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థు లందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు ఆల్ ది బెస్ట్ అని తెలిపారు.

# నాగన్‌పల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు నిర్వహణ





**రాయికోడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నాగన్‌పల్లి గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాల ప్రజలు కలిసికట్టుగా పండుగలు జరుపుకోవడం సమాజానికి మంచిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అజీముద్దీన్, మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ యాషన్ మియా రోషన్ బి, గ్రామ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగీతంలో ఉచిత వైద్య శిబిరం





**రాయికోడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సింగీతం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి కుస్నూర్ శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ బాచుపల్లి లోని మమత హాస్పిటల్ వైద్య బృందం గ్రామానికి వచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.ఆ హామీని నిలబెట్టుకుంటూ గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కె. నిరంజన్, ఉప సర్పంచ్ పీజీ మహేష్, వార్డు సభ్యులు ప్రభాకర్, కె. యాదమ్మ, మొగులయ్య, ప్రశాంత్, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో పారిశుధ్యంపై కఠిన చర్యలు

**చెత్త వేసిన షాప్ యజమానికి 1000 జరిమానా**

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 14:** తూప్రాన్‌లో చెత్తను రోడ్డు పై పడేసిన షాప్ యజమానికి మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు.పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు దాడులు నిర్వహించారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ జయ లక్ష్మి హార్డ్‌వేర్ షాప్ యజమాని చెత్తను రహదారిపై పడేయడం గుర్తించి ?1000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని, చెత్తను తప్పనిసరిగా మున్సిపల్ సేకరణ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** మెదక్ జిల్లా పెద్దశంకరంపేట్ మండలం జుకల్ గ్రామానికి చెందిన బెస్తా లక్ష్మయ్య (25) నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. 13.03.2026 మధ్యాహ్నం 12.30 ప్రాంతాల్లో యెల్లమ్మరాళ్లపాయ సమీపంలో సోదరులు సంగమేష్, దత్తులతో కలిసి తెప్పపై వేటకు వెళ్లిన లక్ష్మయ్య సాయంత్రం 4.30 సమయంలో అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు, గ్రామస్తులు భారీగా గాలింపు చేపట్టినా అతని జాడ దొరకలేదు. 14.03.2026 తెల్లవారుజామున మళ్లీ గాలింపు కొనసాగించగా ఉదయం 8 గంటల సమయంలో నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో లక్ష్మయ్య మృతదేహం లభించింది. వేట సమయంలో తెప్ప నుంచి జారి నీటిలో పడిపోవడంతో చేపల వలలో చిక్కుకుని ఈదలేక మునిగిపోయినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఘటనపై ఎవరిపైనా అనుమానం లేదని తండ్రి బెస్తా బెతయ్య పెద్ద శంకరంపేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు క్రైం నం.38/2026, సెక్షన్ 194 బి యన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





# ముగ్గురి ప్రాణం మింగిన బస్సు

**-రక్తమోడిన హైవే రోడ్డు**

**-ముగ్గురు స్పాట్ డెడ్ -బూరుగుపల్లి భూతి పూర్ లో విషాదం**

**-ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు**







**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 14 :** బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన శనివారం సాయంత్రం కొల్చారం మండలం రాంపూర్ శివారులో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, మృతుల బంధువుల కథనం ప్రకారం హవేలీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన అమృత్ గౌడ్ (50), అతని కుమారుడు రిషి వర్ధన్ గౌడ్ (12), అలాగే అల్లుడు సాయ గౌడ్ (35) కలిసి మండలంలోని రంగంపేట గ్రామంలో శనివారం జరిగిన తమ బంధువు ఇంటి తొట్టెల కార్యక్రమానికి హాజరయ్యా రు. కార్యక్రమం అనంతరం ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో మెదక్- హైదరాబాద్ 765 డి జాతీయ రహదారిపై రాంపూర్ శివారులో మెదక్ వైపు నుంచి నర్సాపూర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసి, మృతదేహాలను మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

**పోడ్చన్‌పల్లి తండా వద్ద బొమ్మ బొరుసు ఆడుతున్న 10 మందిపై కేసు నమోదు**

**20,040 నగదు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) **మార్చి 14:** మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం పోడ్చన్‌పల్లి తండా సమీపంలో బొమ్మా బొరుసు ఆడుతున్న 10 మందిని పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు శనివారం గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిలో మదారి లింగం, జుకంటి బాబు, జిలకర సాయిలు, వడ్డే సాయిలు, బుచ్చం రాజు, షేక్ రఫీ, గోవింద్ ఆంజనేయులు, తాడేపు సంతోష్, బోద వినోద్, కొమ్ముల అనిల్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ 20,040 నగదు మరియు 10 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సమాజంలో చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు.

# ఖేడ్‌లో 10వ పరీక్షలు ప్రశాంతం

**డివిజన్ వ్యాప్తంగా 16 సెంటర్లు ఇద్దరు ఫ్లైయింగ్ స్క్వాడ్, 16 సిట్టింగ్ స్క్వాడ్ పలు సెంటర్లను పర్యవేక్షించిన సబ్ కలెక్టర్ ఉమాహారతి**



**నారాయణఖేడ్, మర్చి 12 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలో శనివారం ప్రారంభం అయిన 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ నిర్వహించమని పదవ తరగతి ఎగ్జామ్ సెంటర్ లను ప్రత్యక్షంగా బ్రిలియంట్ ఈ తక్షిలపర్యవేక్షించాలని వివిధ పాఠశాలలను పర్యవేక్షించనని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి తెలిపారు.శనివారం ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డివిజన్ పరిధిలో 10వ తరగతి పరీక్షల నిమిత్తం 16 కేంద్రాలను ఏర్పాటు చేశామని, అత్యధికంగా నారాయణఖేడ్ మండలంలో 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, డివిజన్ వ్యాప్తంగా ఇద్దరు ఫ్లైయింగ్ స్క్వాడ్స్,కేంద్రానికి ఒక్కరు చొప్పున వ్యవసాయ శాఖకు చెందిన 16 మంది ఏ ఈ ఓ లను సిట్టింగ్ స్క్వాడ్స్ తో పకడ్బందీగా నిర్వహించమన్నారు. పరీక్షల సందర్భంగా మాస్ కాపింగ్ జరుగకుండా చర్యలు తీసుకోవడానికి ఫ్లయింగ్,సిట్టింగ్ స్క్వాడ్,పరీక్ష కేంద్రాల ప్రధానోపధ్యాయులు మరియు డీఎ స్పీ లతో పర్యవేక్షించామన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలు పరీక్ష ముగిసే వరకు మూసి ఉంచాలని, విద్యార్థులు మాస్ కాపింగ్ కు పాల్పడిన, ఇన్విజిలెటర్లు కాపింగుకు సహకరించిన వారిపైన చర్యలు తీసుకుంటమన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి: పశువైద్యాధికారి

**రాయికోడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని సింగీతం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి పి.జి.ఎస్. పాండ్యన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్యం కాపాడుకోవడానికి ప్రభుత్వము నిర్వహిస్తున్న ఈ టీకా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.శనివారం రాయికోడ్ మరియు జంబిగి-కే గ్రామాల్లో



మొత్తం 94 ఆవులు, బర్రెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ కుమార్, గన్ని శ్రీకాంత్, అబ్దుల్లా హాలీం, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తెలంగాణ సంగారెడ్డిలో హెల్త్ కార్డుల పంపిణీ. ప్రభుత్వం కీలక నిర్ణయపైలెట్ ప్రాజెక్ట్ సంగారెడ్డి జిల్లా ఎంపిక

**ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజసింహ**

**కల్హేర్. 14.మార్చి. ప్రజా జ్యోతి:** హెల్త్ ప్రొఫైల్ తెలంగాణ : తెలంగాణ రాష్ట్రంలో వైద్య సేవలను మరింత వేగవంతం మరియు పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన విధివిధానాలను అధికారులతో సమీక్షించారు.**ప్రతి రోగి ఆరోగ్య చరిత్ర ఇక ఆన్‌లైన్‌లో:**ఈ పైలట్ ప్రాజెక్టు కింద సంగారెడ్డి జిల్లాలోని మొత్తం 64 ప్రభుత్వ వైద్యశాలలను అనుసంధానించనున్నారు. వీటిలో జనరల్ ఆసుపత్రులు, ఏరియా హాస్పిటల్స్, బస్తీ దవాఖానలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ప్రత్యేకంగా ఒక డిజిటల్ హెల్త్ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డు ద్వారా రోగి ఆసుపత్రిలో అడుగుపెట్టిన క్షణం నుండి చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి వివరాలను కంప్యూటర్లలో రికార్డ్ చేస్తారు.డిజిటల్ హెల్త్ కార్డు ప్రాముఖ్యత ఏమిటంటే, రోగి యొక్క పాత వైద్య చరిత్ర (ఓపీ వివరాలు, ల్యాబ్ రిపోర్టులు, వాడిన మందులు) అంతా డిజిటల్ రూపంలో నిక్షిప్తమై ఉంటుంది. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో లేదా వేరే ఆసుపత్రికి మారినప్పుడు వైద్యులు పాత రిపోర్టుల కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. ఇది క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి మరియు మెరుగైన చికిత్స కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేయడానికి ఎం

# పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్ కేసు నమోదు. 14090. స్వాధీనం ..ఎస్. ఐ. ఏ. రవి గౌడ్

**కల్హ్ ర్. 14. మార్చి. ప్రజా. జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల లోని కల్హ్ ర్. పూర్తి నమ్మదగిన సమాచారం మేరకు మాసన్పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 14090/- రూపాయలు స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగింది.

కావున మండలం లో ఎవరైనా పేకాట ఆడుతున్న సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

### వార్డుల్లో పరిశుభ్రత పనుల పర్యవేక్షణ -- ఏబీసీ సెంటర్ సందర్శన

**మెదక్ టౌన్ (ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 2, 3, 30, 31వ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఆయా వార్డుల్లో పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు.అనంతరం అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్‌పర్సన్ శ్రీ దొంతి నరేష్ గౌడ్‌లు ఏబీసీ సెంటర్‌లో పనిచేస్తున్న సిబ్బందికి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డు కౌన్సిలర్లు, ఇతర నాయకులు, మున్సిపల్ కమిషనర్, మేనేజర్, శానిటేషన్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు




పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కి ప్రత్యేక నిధులు ఇప్పించండి

### రాజిరెడ్డి ని కలిసిన సర్పంచ్ మధుసూదన్ రెడ్డి

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 14:**
చిన్న ఘనపూర్ గ్రామ అభివృద్ది కోసం శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి ని హైదరాబాద్ తన నివాసంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి కలిశారు .చిన్న ఘనపూర్ అభివృద్ధికి మురికి కాలువలు.సీసీ రోడ్లు.విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించాలని కోరారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మధుసుధ న్ రెడ్డి వినతి పత్రం అందజేశారు . రాజిరెడ్డి స్పందిస్తూ తప్పకుండా గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఉప సర్పంచ్ అంకమ నర్సిములు,గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల లక్ష్మి పతి,మాజీ చైర్మన్ మంద నాగయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.



# సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

### సిసిరోడ్ల నిర్మాణాలతో గ్రామాలకు కొత్త కళ

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
పంచాయితీల్లో సిసి రోడ్ల నిర్మాణం పనులకు భూమి పూజలు చేస్తూ కొండాపూర్ మండలంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. శనివారం ఎన్ఆర్ఎజిఎస్ నిధులు 68లక్షల రుపాయలతో అనంతసాగర్, సైదాపూర్, మారెపల్లి, మునిదేవునిపల్లి, తమ్మలిబాయి తాండా, శివన్నగూడెం, మండల కేంద్రమైన కొండాపూర్లో సిసి రోడ్ల నిర్మాణం, మహిళ సమాఖ్య భవన నిర్మాణం పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భూమి పూజలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సిసిరోడ్ల నిర్మాణాలతో గ్రామాలకు కొత్త కళతో పాటు మట్టిరోడ్ల సమస్య తీరనుందన్నారు. వర్షకాలంలో సిసిరోడ్లతో బురద లేకుండా గ్రామంలో ప్రయాణించడానికి సులువుగా ఉంటుందన్నారు. మహిళ సమాఖ్యలకు శాశ్వత భవనాలతో మహిళలు మరింత అభివృద్ధికి తోడ్పడటంతో పాటు గ్రామంలోని మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా



ఉంటుందన్నారు. గ్రామాల అభివృద్ది కోసం నిరంతరం కృషిచేస్తానన్నారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రాధిక రామాగౌడ్, వినోద్, నర్సింలు, స్రవంతి అమరేందర్రెడ్డి, సంగీత అనిల్, హర్యా, అ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాండురంగం, మాణిక్ ప్రభు, మల్లాగౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఇంద్రారెడ్డిలున్నారు.

# మార్డి ప్రాథమిక పాఠశాలలో 'స్వయం పరిపాలన' వేడుకలు నిర్వహణ

**కల్హే ర్. 14.మార్చి. (ప్రజా జ్యోతి):**
సంగారెడ్డి జిల్లాలోనికల్హేర్ మండలం మార్డి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యా అయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో డీఈఓగా మదీయ, ఎం.ఈ.ఓ..గా కార్తీక్, హెచ్ఎంగా అంజలి బాధ్యతలు నిర్వహించగా.. అమూల్య, భానుప్రియ, వైష్ణవి తదితరులు ఉపాధ్యాయులుగా అలరించారు. కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతుందని ఉపాధ్యా యులు




పేర్కొన్నారు. విద్యార్థి యొక్క అభిలాషను గుర్తించి వారి యొక్క మనోల్లాసం పై అభ్యాస ఉంచి వారికి తగిన శిక్ష అందినచో సరైన మార్గం దిశా దశ చూపేవారు కేవలం పాఠశాల గురువిలని వారి యొక్క సూచనలను సలహాలను పాటించి నేటి విద్యార్థులు రేపటి భావి పౌరులు శాస్త్రజ్ఞులు ఉన్నతమైన పదవులను అలరించే నాయకులుగా దేశ సేవ చేయడానికి కష్టపడి పని చేయాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ఉద్రిక్తత

ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసేందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి యత్నం అడ్డుకున్న పోలీసులు... జగ్గారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాటదిష్టిబొమ్మను తీసుకెళ్లేందుకు పోలీసుల యత్నం ఉద్రిక్తతల నడుమ ఎట్టకేలకు ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన జగ్గారెడ్డిహైదరాబాద్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు దహనం చేయడంపై జగ్గారెడ్డి ఆగ్రహం నిరసనగా సంగారెడ్డిలో మోడీ దిష్టి బొమ్మ దహనం చేస్తానన్న జగ్గారెడ్డి



# పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### -ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు ప్రారంభం



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 14:**
ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో పది పరీక్షలుశనివారంప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.వెల్దుర్తి మండలం కుకునూర్ మరియు వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 405 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. అదే విధంగా మాసాయిపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో మొత్తం 108 మంది విద్యార్థులకు గాను 107 మంది హాజరై పరీక్షలో పాల్గొన్నారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను అధికారులు కల్పించగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా కొనసాగాయి.

# గూడూరు గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 14:**శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతూ స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బ్యాగరీ నర్సయ్య,ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేష్,గ్రామ పాలకవర్గ సభ్యులు,స్థానిక నాయకులతో కలిసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు, తాగునీరు,పారిశుద్ధ్యం వంటి అంశాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధికి స్థానిక ప్రజల సహకారం అవసరమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ సర్పంచ్ స్వరాజ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్,మాన్సూర్ బాయ్,బిక్షపతి యాదవ్, మురళి,యువకులు,మహిళలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



## రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవనీయులు శ్రీ.వేం.నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు

**తెల్పిన ఎం. పి. సురేష్ కుమార్ శెట్కార్.**




**కల్హే ర్. 14.మార్చి. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లా లోని జహీరాబాద్ ఎం. పి.. రాజ్య సభ కు ఎన్నిక అయినా వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ ఎంపీ శ్రీ 'సురేష్ షట్కర్ వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులుగున్నెల్లి అశోక్ కుమార్ మరియు పోలిశెట్టి కృష్ణారావు గారు ఉన్నారు తదితరులు ఉన్నారు.

## 10 ఎనిమిదో వాళ్లలో మున్సిపల్ కార్యవర్గం

- పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు
- పరిశుభ్రతప్రచారం ప్రజల్లో విద్యార్థుల్లో జరగాలి
-ప్రతి ఇంటి పరిసరాలు అవగాహన కలగాలి
- రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గా లావణ్య నాగరాజ్



**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 14ః**
రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 10, 8 వార్డుల్లో ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యవర్గం చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఎనిమిదో వార్డు పదో వార్డుల్లో చెత్తాచెదారం వాటిని తొలగించి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు మాట్లాడుతూ ప్రజల్లో రోగాలు రాకుండా పరిసరాల పరిశుభ్రత ఎంతైనా అవసరమన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇకముందు సామాన్య ప్రజలు యువకులలో విద్యార్థుల్లో కూడా పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్ మూడో వార్డు కౌన్సిలర్ రవి నాయక్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ బైరాము స్వప్న కుమార్ ఐదో వార్డ్ సభ్యురాలు చౌదరి చరిత ఆరోవాడు సభ్యుడు పుట్టిసందీప్ ఏడవ సభ్యుడు బెజవాడ నాగరాజు ఎనిమిదో వాడు సభ్యుడు జంగంపల్లి శంకర్ గౌడ్ తొమ్మిదో వార్డ్ సభ్యుడు దేవుని రంజిత్ సభ్యుడు మధ్యల మాధవి రమేష్ 11వ వార్డ్ సభ్యులు దాకి శ్యామల స్వామి 12వ వార్ సభ్యులు పోచమ్మలనవనీత గణేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) 14 మార్చి :**
జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యలు తలెత్తకుండా వినియోగదారులకు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం కోసం జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఈ కమిటీలో ఎస్పీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రాంతీయ మేనేజర్లు, ఆర్‌టీఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల జిల్లా సంక్షేమ అధికారులు, ఎల్‌పీజీ డిస్ట్రి బ్యూటర్ల సంఘ ప్రతినిధి సభ్యులుగా ఉంటారని, జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్‌గా వ్యవహరించను న్నట్లు తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, డిస్ట్రిబ్యూ టర్ల గోదాముల్లో నిల్వల స్థితిని రోజువారీగా పరిశీలించడం, నిల్వ కేంద్రాలు మరియు పంపిణీ కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయడం వంటి చర్యలను కమిటీ పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు. అలాగే సిలిండర్ల నిల్వచేయడం, దారి మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్ మరియు గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగించడం వంటి చర్యలను నివారించ డానికి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అవసరమై తే ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో వినియోగదారు లకు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా కమిటీ తరచుగా సమావేశా లు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## తండ్రి మృతదేహాన్ని ఇంటివద్ద విడిచి పది పరీక్షలకు వెళ్లిన విద్యార్థి





**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 14:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పాంబండ గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది.అల్లారు ముద్దుగా పెంచిన తండ్రి అకాల మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న కొడుకు,తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పుట్టెడు దుఃఖాన్ని దిగమింగి తండ్రి మృతదేహాన్ని ఇంటివద్ద విడిచి పదో తరగతి పరీక్షలకు హాజరైన సంఘటన స్థానికులను కలచివేసింది.గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు (45) వృత్తిరీత్యా మేస్త్రీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.ఆయన భార్య అంజమ్మ కూలీ పనులు చేస్తూ కుటుంబానికి తోడ్పడుతోంది.ఈ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు.కుటుంబం సాధారణ జీవితం గడుపుతూ ఉండగా ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.శుక్రవారం అంజమ్మ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో బంధువుల దశదినకర్మ కార్యక్రమానికి వెళ్లి సాయంత్రం తిరిగి స్వగ్రామానికి వస్తుండగా,ఆమెను భర్త నాగరాజు తన బైక్‌పై తీసుకువస్తున్నాడు.ఈ క్రమంలో ఉసిరికపల్లి కొట్టాల సమీపంలో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో నాగరాజు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.అంజమ్మకు కూడా స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.శనివారం నాగరాజు అంత్యక్రియలు జరగాల్సి ఉండగా,అదే రోజు అతని రెండో కుమారుడు ధనుష్‌కు పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ధనుష్ తూప్రాన్‌లోని సెంట్ ఆంద్రీవ్స్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు.తండ్రి మృతితో తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ,తన భవిష్యత్తు కోసం ధైర్యం చేసి తండ్రి మృతదేహాన్ని ఇంటివద్దే విడిచి పరీక్షకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.కన్నతండ్రి మృతదేహాన్ని మోసే సమయంలో ఉండాల్సిన కొడుకు పరీక్షకు వెళ్లాల్సి రావడంతో అక్కడ ఉన్న కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.ధనుష్ ధైర్యాన్ని చూసి గ్రామస్థులు సానుభూతి వ్యక్తం చేశారు.ఈ హృదయ విదారక ఘటన పాంబండ గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.గ్రామస్థులు నాగరాజు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## గౌడ సమాజం తన రాజకీయార్థిక స్థితిగతుల మెరుగుదలకు కృషి చెయ్యాలి

**-బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి-హై కోర్టు న్యాయ వాది నలమాస కృష్ణ ఉ సంధ్య**

**మహబూబాబాద్ప్రజా జ్యోతి జిల్లా ప్రతి నిధి మార్చి 14ః**
శనివారం రోజున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో స్థానిక సంస్థల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లాలో గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీలలో గెలుపొందిన వారికి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన హై కోర్ట్ న్యాయవాది నలమాస కృష్ణ మాట్లాడుతూ మానుకోట ప్రాంతం చైతన్యానికి ప్రతిరూపం గా నిలిచినది. నేటికి గౌడ మరియు కింది వర్గాల ప్రజలు విద్యాపరంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆనాడే రాజకీయ శక్తి ప్రాధాన్యతను గుర్తించి అందుకు పోరాడిన సర్వాయి పాపన్న స్ఫూర్తితో రాజకీయ రంగంలో తగిన ప్రాతినిధ్యానికి కృషిచేయాలన్నారు. బడుగు బలహీనవర్గాలను కలుపుకుని సాగాలన్నారు. ఈ ప్రాంతంలో సాంస్కృతిక విద్యాపరమైన అంశాల్లో తనవంతుగా సహాయసహకారాలను అందించుటకొరకు కార్యాచరణ కోసం లోతుగా ఆలోచించి అందరి సమన్వయంతో కృషి చేయాలని అనుకుంటున్నానన్నారు.